# కర్నూలు । నంద్యాల వార్త

18 అక్టోబర్ 2025 శనివారం పేజీలు 4


## ప్రధాని సభ.. సక్సెస్

**: సీఎం మంత్రులు, అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి**

**కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
కర్నూలులో నిర్వహించిన ప్రధానమంత్రి బహిరంగ సభ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" సమావేశాన్ని విజయ వంతంగా నిర్వహించినందుకు మంత్రులు, ఉన్నతాధికారులు, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధికారులను ఆయన అభినందించారు. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కార్యాలయం నుండి మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు మరియు సంబంధిత విభాగాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలుగోసారి సందర్శించారని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, ముఖ్యంగా కర్నూలులో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ అత్యంత విజయవంతంగా జరిగిందని ఆయన తెలిపారు. సభ రాష్ట్రానికి మంచి సందేశాన్ని అందించిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసిన తీరు ప్రశంసనీయమని సీఎం అభినందించారు. ప్రధాని మోదీ పర్యటనను ఎంతో ఆస్వాదించారని, శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ఆయన ప్రత్యేక సంతోషాన్ని వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి వివరించారు. అదేవిధంగా, సూపర్ జీఎస్టీ కార్యక్రమాల అమలు పట్ల ప్రధానమంత్రి కూడా ప్రశంసలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. జీఎస్టీ నెల రోజుల కార్యక్రమాలపై సమగ్ర నివేదికగా ఒక పుస్తకాన్ని ప్రచురించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆర్డీవో సందీప్ కుమార్, కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ నీరజ, డీటీసీ శాంతకుమారి, సీపీఓ భారతి, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డీఆర్డీఏ మరియు డీడబ్ల్యూఎంఏ పిడీలు పాల్గొన్నారు.



## శ్రీశైలంలో దౌర్జన్య పాలన నడుస్తుంది

**: మాజీ ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి**

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 17,ప్రభాతవార్త**
శ్రీశైలం నియోజకవర్గం, శ్రీశైలం మండలంలో ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దౌర్జన్యం పాలన నడుపుతున్నాడని మాజీ ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఆరోపించారు. శుక్రవారంనాడు సుండిపెంట జెన్–కో అతిదిగృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు ముగిసి 17 నెలల కాలంలో శ్రీశైలంలో ఎక్కడ చూసిన దర్మార్గాలు, అరచకాలు, చేస్తున్నారని తెలిపారు. తన అనుచరులను ఇక్కడే ఉంచి కలెక్షన్ల కింగ్‌గా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మారాడని అన్నారు. దేవస్థానం అదాయం పెరగాల్సిందిపోయి వీరి కలెక్షన్లతో ఆదాయం తగ్గిందని చెప్పారు. దేవస్థానంలో జరిగే టెండర్లకు ఎవ్వరు రాకుండా అడ్డుకుంటూ వ్యతిరేకంగా టెండర్లలో పాల్గోనేందుకు వచ్చేవారిని కొట్టడం మొదలు పెట్టారని తెలిపారు. దేవస్థానంలో ఎవ్వరైన టెండర్లు వేయాలనుకుంటే మా దగ్గరకు వస్తే మేము అండగా ఉండి టెండర్లు వెయిస్తామని అన్నారు. ప్రజలు చైతన్యవంతం కావాలని ఎవ్వరికి భయపడవలసిన అవసరం లేదని వ్యాక్యనించారు. కార్తికేయ ఎజెన్సి నా కోడుకుది అని ప్రచారం చేసి మరి ఇంత కాలం ఎందుకు ఉంచావు, నీకు ఎంత ముట్టింది అని ఎద్దేవ చేసాడు. దేవస్థానంలో కూడా రాజాకీయాలు చేస్తారా మీరు, ఏమి అంత లేక్కలేని తనంగా వ్యవహిరించడం ఏమిటని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని రాబోయే ప్రభుత ్వం మాదే అప్పుడు ఎవ్వరిని వదిలిపెట్టమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం ఇన్‌చార్జ్ శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు వట్టి వెంకటరెడ్డి, రజాక్,భరత్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# కూలటానికి సిద్ధంగా.. రాజీవ్ స్వగృహ..!

**● బిక్కు..బిక్కు మంటూ.. పేద ప్రజలు**



**కర్నూలు నగర శివారువ నిర్మితమయిన.. రాజీవ్ స్వగృహ కల్ప గృహ సముదాయం శిథిలావస్థకు చేరుకుంది. పట్టుమని 15 ఏళ్ళు కాకముందే గృహాలు క్షీణ దశకు చేరుకున్నాయి. ఒక తరానికి కూడా పనికి రాకుండ పోతున్నాయి. పేదల సొంతింటి కలల సౌదాలు నేల మట్టం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. వందల ఏళ్ళ క్రితం నిర్మించి పాడై దెయ్యాలకు నిలయమైన బంగ్లాలుగా గోచరిస్తున్నాయి. కనుల ముందే నిర్మితమై అంతలోనే మాయమయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ గృహాల నిర్వహణలో అధికారుల అంతులేని నిర్లక్ష్యం గోచరిస్తోంది.**

**కర్నూలు అక్టోబరు 17: ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు కోడుమూరు రహదారిలో పెద్దపాడుకు సమీపంలో ఈ గృహ సముదాయం నిర్మితమైంది. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 36 వార్డు పరిదిలో ఈ భవనాల సముదాయం ఉంది. కోట్లాదీరూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు మనుషులు నివశించటానికి రాను రాను కరవవుతున్నారు. రెండు దశలుగా రాజీవ్ స్వగృహకల్ప, ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ పథకాల కింద వీటి నిర్మాణం జరిగింది. 2008 లో అప్పటి రాష్ట ముఖ్యమంత్రి వై .ఎస్ . రాజశేఖరరెడ్డి డిశంబర్ 11 న ఒకటి ప్రారంభోత్సవం చేయగ మరొకటి శంఖుస్థాపన చేయటం గమనార్హం . రాజీవ్ స్వగృహ కింద ఫేస్ 1లో 576 గృహాలను ప్రారంభించారు. 12 బ్లాకులుగ నిర్మించారు. ఒక్కో







గృహానికి రూ. 82,500, సర్వీసు చార్జీల కింద రూ : 25 వేలుగా వీటిని నిర్మించారు . ఈగృహ సముదాయానికి రూ 619.20 లక్షలు వ్యయం చేయటం గమనించదగ్గ విషయం. అలాగే ఆదే రోజున ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అక్కడే ఇందిరమ్మ ఆర్బన్ హౌసింగ్ స్కీం కింద మరో 300 గృహాలు నిర్మించడానికి శంఖుస్థాపన గావించారు. నాలుగు అంతస్థులతో అపార్ట్ మెంట్ నిర్మించారు. ఇందులో ఒక్కో యూనిట్ అంటే ఒక ప్లాట్ రూ 1. 31 లక్షలుగా నిర్ణయించారు. ఈ బహుళ అంతస్థుల భవన సముదాయ నిర్మాణానికి 4 కోట్ల రూపాయలు వ్యయం చేశారు. ఆ తర్వాత 2010లో అప్పటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజీవ్ స్వగృహ కల్ప పథకం 2 కింద నిర్మితమై ప్రారంభించటం జరిగింది. 2010 మే 15న ప్రారంభించిన ఈ సముదాయంలో 768 గృహాలు ఉన్నాయి. మొత్తంగ ఇక్కడ నిర్మించిన గృహ సముదాయం వయస్సు ఇప్పటికి 1518 ఏళ్ళ లోపే. ఇప్పటికే ఈ గృహసముదాయం పతనావస్థకు చేరుకుంది. శిధిలమైన ఇళ్ళలో నివాసం ఉంటున్న పేదలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం వెల్లబోస్తున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయందోళన చెందుతున్నారు. సమస్యల నిలయంగ మారిపోయింది. సరైన రహదారులు లేవు. మురికి కూపంగా తయారయింది. తాగునీటి సమస్య జటిలంగ తయారయ్యింది...

● వివరాలు 2లో

## బాణసంచా అక్రమ నిల్వపై చర్యలు..

**: జిల్లా ఎస్పీ శ్రీ. విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా టపాసులు నిల్వ ఉంచడం లేదా విక్రయించడం జరిగితే, అందరు పై ప్రేలుడు పదార్థాల చట్టం మరియు ఐపిసి నిబంధనలకు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకొస్తారని ఆయన హెచ్చరించారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్‌డివిజన్‌లలో టపాసుల విక్రయ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పలు జాగ్రత్తలు మరియు సూచనలు పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఇచ్చారు. ప్రమాదాల నివారణకు తగిన భద్రతా ప్రమాణాల్ని పాటించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో దీపావళి పండుగ సజావుగా జరగమని, ప్రజలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. టపాసులు కాల్చే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ముఖ్యంగా చిన్న పిల్లల సంరక్షణపై విపరీత శ్రద్ధ పెట్టాలని అభ్యర్థించారు. ఇలాంటివి కలిగినట్లు ఏమైనా సమాచారం ఉంటే అది వెంటనే డయల్112 లేదా డయల్100కి కాల్ చేయాలని లేదా సంబంధిత పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అన్నారు.





## మొక్కజొన్న రైతులపై..
# దళారుల రాజ్యం..!?

- మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు లేక.. రైతులు విలవిల..
- ప్రభుత్వ మద్దతు ధర కోసం ఎదురుచూపులు
- రైతన్నల జీవితాలు రోడ్డు పాలు

**ప్రకృతి కన్నెర్ర చేసి.. అతివృష్టితో.. రైతన్నలకు అడుగడుగునా.. పెద్ద ఎత్తున పంట నష్టంవాటిల్లిందని చెప్పవచ్చు.. ఎడతెరిపిరిలేని భారీ వర్షాలతో రైతన్న సాగుచేసిన మొక్కజొన్న పంట నీటిలో మునిగి భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.. అరకొర మొక్కజొన్న పంట చేతికి వచ్చినా..చేసిన అప్పులు కట్టాలో లేక రైతన్న మళ్లీ పంటలు సాగు చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది..!**

**ఆత్మకూరు అక్టోబర్17 ప్రభాతవార్త :**
నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు ఆత్మకూరు బనగానపల్లె ఆళ్లగడ్డ ప్రాంతాలలో అధికంగా మొక్కజొన్న పంటను సాగు చేశారు రైతన్న కష్టాన్ని దోచుకునేందుకు దళారుల రాజ్యం లో రైతన్న అడుగడుగునా మోసపోతూనే ఉన్నాడు ప్రస్తుతం రైతన్న పండించిన మొక్కజొన్న ధర మార్కెట్లో 1800 నుంచి 1900 వరకు మొక్కజొన్న విక్రయాలు దళారుల వ్యవస్థ జోరుగా కొనసాగుతుంది ఈ వ్యాపారంలో గుంటూరు జిల్లాకు చెందిన వ్యాపారులు రైతుల దగ్గర అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తే బ్లాక్ మార్కెట్లో జోరుగా విక్రయాలు కొనసాగించే విధంగా రైతన్నలను మోసం చేస్తున్నారు కూటమి ప్రభుత్వంలో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతన్నలకు కనీసం మద్దతు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు రైతన్నలు పండించిన మొక్కజొన్న ధాన్యం రోడ్డు పాలు రాత్రి పగలు కష్టపడి భూమిని కుటుంబ జీవనం కోసం



మొక్కజొన్న పంట సాగు చేస్తున్న రైతన్నకు కన్నీటి కష్టాలు తప్పడం లేదు రైతన్నలు పండించిన ధాన్యం నిలువ చేసుకునేందుకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం తో రైతన్నల కష్టం రోడ్డు పాలే అవుతుందని చెప్పవచ్చు ఒకవైపు ధాన్యం కోసం రోడ్లపై కాపలాకాస్తు మరోవైపు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాత్రి అంతా జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందని

● వివరాలు 2లో

## ఉల్లి పంట.. పక్వానికి వచ్చాకే.. కోతలు

**: వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సమీక్ష..**

**కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా, డివిజన్, మండల స్థాయి వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్‌లో నాటిన ఉల్లి పంటను ఒకేసారి కోయకుండా, 110-120 రోజుల తర్వాతే కోత చేపట్టాలని సూచించారు. కోత అనంతరం గడ్డలను పొలంలో బాగా అరబెట్టి గ్రేడింగ్ చేయడం వల్ల నాణ్యత, నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఉల్లి నాణ్యత తగ్గితే మార్కెట్‌లో తక్కువ ధర లభించే అవకాశం ఉందని, రైతులకు ఈ అంశంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని మరియు ఇతర రాష్ట్రాల మార్కెట్ ధరలను పరిశీలించి, రైతులకు సమాచారం అందించాల్సిందిగా సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్‌ను బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



రాబోయే రబీ సీజన్‌లో నాసిరక విత్తనాల బదులుగా అధిక దిగుబడినిచ్చే మెరుగైన రకాలను ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ద్వారా మెరుగైన రకాలను రైతులకు అందించి విత్తన ఉత్పత్తి చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. నీటివనరుల కింద సాగు అయ్యే పంటలకు డ్రిప్ ఇరిగేషన్ అమలు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, పంటల నమోదు సక్రమంగా జరిపి ప్రతి రైతుతో పంట బీమా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో ఎన్‌హెచ్‌ఆర్‌డీఎఫ్ అధికారి శరవణన్, శాస్త్రవేత్త దీపికా రెడ్డి, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణారెడ్డి, ఏపీఏంఐపీ పీడీ శ్రీనివాసులు, వ్యవసాయ సహాయ సంచాలకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు

**- స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర అధ్యక్షులు**



**మంత్రాలయం, అక్టోబరు17, ప్రభాతవార్త;**
మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి వారిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఆదోని నాయకులు ఉమాపతినాయుడు దర్శించుకున్నారు. ముందుగా మంత్రాలయంలో గ్రామదేవతలను దర్శించుకుని ఆ తర్వాత రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు తెలిపారు. గురువారం కర్నూలులో భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ పర్యటన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మంత్రాలయం నియోజకవర్గ కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి స్వగృహానికి చేరుకుని అల్పాహారం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల గురించి, టీడీపీ నాయకులకు ఉన్న సమస్యల గురించి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని, అలాగే టీడీపీ నాయకులన్న చిన్నచిన్న సమస్యలను త్వరలోనే తీర్చేవిధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్‌రెడ్డి, మంత్రాలయం సింగిల్ విండో చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు ఎన్.రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, టీడీపీ, ఐటీడీపీ అనుబంధ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసిపి మాజీ వార్డ్ కౌన్సిలర్ తనయుడు చూపు.. కూటమి వైపు..!?

**: మాజీ ప్రజా ప్రతినిధి ముఖ్య అనుచరుడు పార్టీ మారేందుకు రహస్య మంతనాలు**

**: కూటమి ఎమ్మెల్యే అవకాశం కల్పిస్తే పార్టీలో చేరేందుకు సిద్ధం..!**

**ఆత్మకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త;**
కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైసిపి పార్టీకి చెందిన ఆ ప్రజా ప్రతినిధికి కీలకమైన ముఖ్య అనుచరుల్లో మార్పు వచ్చిందని చెప్పవచ్చు గత వారం రోజుల నుంచి ఆత్మకూరు పట్టణంలో వైసీపీ పార్టీకి చెందిన మాజీ వార్డ్ కౌన్సిలర్ తనయుడు కూటమిలో చేరేందుకు రహస్యంగా మంతనాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం శ్రీశైలం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్టీలో అవకాశం కల్పిస్తే మైనార్టీల కోసం ఊహించని పని చేసే విధంగా వైసీపీ కీలక అనుచరుడు ముందుకు వస్తున్నట్లు పట్టణంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి ఈ విషయం పై ఇదివరకే కూటమి ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినట్లు మరో సమాచారం నియోజకవర్గంలో తాజాగా జరుగుతున్న రాజకీయాల పరిణామాల దృశ్య వైసీపీ పార్టీని వీడి కూటమి పార్టీలో చేరెందుకు మైనార్టీ వైసీపీ కీలక ఆ ప్రజా ప్రతినిధి అనుచరుడు ముందుకు రావడం మరో విశేషం ఏది ఏమైనప్పటికీ శ్రీశైలం నియోజకవర్గం మైనార్టీలకు అభివృద్ధికి పెద్దపీట వేసి రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల్లో పలు శాఖల్లో కీలకంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో పదవులు వరించడంతో వైసిపి పార్టీ మాజీ వార్డు కౌన్సిలర్ తనయుడు మైనార్టీ సమాజానికి మంచి చేసే పని కోసం కూటమిలోకి వెళ్లేందుకు ముఖ్యమైన సమాచారం ఈ విషయం పట్టణంలో జోరుగా కూటమి నేతల్లో చర్చగా ఉన్నప్పటికీ నియోజకవర్గం ఎమ్మెల్యే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం

## సభను విజయవంతం చేసిన..
# ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

**: టీడీపీ ,జనసేన నేతలు**

**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త**
గురువారం నన్నూరు టోల్ ప్లాజా సమీపనా రాగమయురి లో జరిగిన జీఎస్టీ మహా సభా ను విజయవంతం చేసిన ప్రతి ఒకరికి ధన్యవాదములు అంటూ శుక్రవారం టీడీపీ కార్యాలయంలో జనసేన టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో నేతలు తెలియచేశారు ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా టీజీ భారత్ మాట్లాడుతూ జీఎస్టీ మహాసభ సక్సెస్ మాటల్లో చెప్పలేము ప్రధాని నరేంద్ర మోడీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ను చూడడానికి తరలివచిన కర్నూలు నంద్యాల ఇప్పుడు జిల్లాల ప్రజానికానికి ధన్యవాదములు భారత ప్రధాని ద్వారా కర్నూలు ఖ్యాతి ప్రపంచానికి వ్యాపించింది ఆ ఘనత మన కర్నూలు కు లభించడం మన అదృష్టం ఆ ఘనత అందించిన కర్నూలు జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు మీడియా సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడం ఇందులో ముఖ్యపాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలి అంతా ఒక పద్ధతి ప్రకారం జరగడం చాలా ఆనందదాయకం అలాగే సభ ప్రాంగానికి ముగ్గురు వైసిపి కార్యకర్తలు రావడం ఒక వినతి పత్రం ఇవ్వడం దానికి మోడీ స్పందించడం అని సోషల్ మీడియాలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు ఇదంతా ఒక బూటకం వైసీపీ పుట్టుకతోనే అబద్దాలతో పుట్టింది అని గట్టిగా చెబుతాను వాళ్లకు 11 సీట్లు కూడా ఎందుకు వచ్చాయి అనేదానికి కూడా వాళ్లకి అర్థం కావడం లేదు సభా ప్రాంగణం వద్ద ప్రజానికాని చూసి చంద్రబాబునాయుడు చాలా సంతోషపడ్డారు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ కూడా అలాగే చాలా ఆనందం వ్యక్తం చేశారు త్వరలో పదివేల కోట్లు పెట్టుబడులు కర్నూలు ఓర్వకల్లు ప్రాంతాలలో పెట్టడం జరుగుతుంది ఇదంతా చూసి రాష్ట్రం అంత సంతోషిస్తుంటే ఒక్క వైసీపీ వర్గం వైసీపీ నాయకులు యెడుస్తున్నారు



# మోడీ పర్యటన వల్ల సీమ ప్రజలకు నిరాశ..!

: ప్రత్యేక హోదా విభజన హామీలు ఊసే లేదు : పాత ప్రాజెక్టులనే ప్రారంభించిన మోడీ
: రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఎక్కడ : జీఎస్టీ అధిక వసూలు ప్రజలకు తిరిగిస్తారా
: రాష్ట్రానికి,రాయలసీమకి నిధులు రాబట్టడంలో సీఎం చంద్రబాబు విఫలం...
: మాటలతో ప్రజలను ఇంకెంత కాలం మభ్యపెడతారు : సిపిఐ

కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటన వల్ల రాయలసీమకు ఎలాంటి ప్రయోజనం అదనంగా రాలేదని, విభజన హామీలు ప్రత్యేక హోదా అంశాలు పై ఊసే ఎత్తకపోవడం ప్రజలను మోసం చేయడమే అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సహాయ కార్యదర్శిలు ఎస్. మునెప్ప, ఎన్.లెనిన్ బాబులు ఒక పత్రిక ప్రకటనలో విమర్శించారు. ఈనెల 16న జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సూపర్ సిక్స్ సూపర్ జీఎస్టి, జీఎస్టీ వల్ల ప్రజలకు లాభాలు జీఎస్టీ పండగ పేరుతో కూటమి ప్రభుత్వం లక్షలాది మందిని సమీకరించి బహిరంగ సభ నిర్వహించిన మోడీ వెనుకబడిన ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిధులు ఇస్తారని ఆశించి నప్పటికీ నిరాశ మిగిలిందని, రాష్ట్ర విభజన ప్రత్యేక హోదా విభజన హామీల పట్ల నోరు మెదపక పోవడం వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి కూడా ప్రధాన దృష్టికి తీ న ు క ు పో క పో వ డ ం సిగ్గుచేటని విమర్శిం చారు. డబల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని ఒకరిపై ఒకరు పొగడ్తలు, గొప్పలు చెప్పు కున్నారు తప్ప ఆంధ్రప్రదేశ్‌కు



రావ లసిన నిధులపై ప్రశ్నించక పోవడం ప్రజలను మోసం చేయడం అని అన్నారు.. పాత ప్రాజెక్టులకే శంకుస్థాపన ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ లో అనేక పాత ప్రాజెక్టుల కొనసాగుతున్నాయని,డ్రోన్ పరిశ్రమ ప్రారంభమై చాలాకాలం అవుతున్న అదేవిధంగా కొప్పర్తి పారిశ్రా మిక కారిడార్ గతంలోనే ప్రారంభమైన అని కొత్తగా ఏ ఒక్క ప్రాజెక్టు కూడా శంకుస్థాపన చేయక పోవడం బాధాకరమైన అన్నారు. హైకోర్టు బెంచ్ ప్రస్తావనే లేదు ప్రథమ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూలు నగరంలో ఏర్పాటు కావలసిన హైకోర్టు బెంచి ప్రస్తావన మోడీ ప్రస్తావించలేదని, కర్నూలు జిల్లా ప్రజలు ఎంతో ఎదురుచూసిన వారికి నిరాశ మిగిల్చారని తెలిపారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ పై నిర్లక్ష్యం రాష్ట్ర ముఖ్యమంత్రి కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై



ప్రసంగిం చినా దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎలాంటి స్పందన ఇవ్వ లేదని, దీన్ని బట్టి చూస్తే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పా టయ్యే అవ కాశాలు లేవని ఇప్పుడు న్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు దారులు తెరిచారని విమర్శించారు. జీఎస్టి పెంచింది వాళ్లే తగ్గించింది వాళ్లే ఎందుకు ఈ పండగలు, ఎవరిని మోసంచేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ గవర్నమెంట్ జీఎస్టీ స్లాబ్లు పెంచి 10 సంవత్సరాలు ప్రజల నుండి రక్తం పీల్చి నేడు జీఎస్టీ స్లాబ్‌లో మార్పులు చేసి ప్రజలకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పడం తగదని 10 సంవత్సరాల నుంచి వసూలు చేసిన జీఎస్టీ డబ్బులు ప్రజలకు తిరిగి ఇస్తారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం ఉద్యమాలు కొనసాగిస్తా.. పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చిన హామీలు అమలుతో పాటు ప్రత్యేక హోదా వచ్చేంతవరకు సిపిఐ కలిసివచ్చే పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. డబల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసం చేస్తుందని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజీ నూతన పరిశ్రమ సాధన కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం రాష్ట్రంలో 26 జిల్లాల్లో కర్నూలు జిల్లా పూర్తిగా వెనుకబడిందని అధికారంలోకి వచ్చి ఉంటేనే ప్రాజెక్టులునిధులు నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్న సీ.ఎం.చంద్రబాబు గారు ప్రస్తుతం వాటి గురించి మరిచిపోయారని,పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందని జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు, ఆర్డిఎస్ కుడికాలువ,సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నిధులు కేటాయింపులు చేయ కుండ చంద్రబాబు ప్రభుత్వం అన్యాయం చేస్తున్న దని భవిష్యత్తులో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిధులకు సాధించడం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలకు పలుకుంటామని వారు తెలిపారు. నరేంద్ర మోడీ పర్యటన పేరుతో వందలకోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం మోడీ పర్యటన వల్ల ఒరిగిందేమీ లేకపోగా ప్రజాధనం వందలాది కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు చేశారని ఈ డబ్బులు జిల్లాలో ఏదైనా ప్రాజెక్ట్ కోసం ఖర్చు పెట్టినా కొంత అభివృద్ధికి ఉపయోగపడేదని వారు అన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులుపై రివ్యూ మీటింగ్



కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి : జి.కబర్ధి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్‌లో గలన్యాయ సేవా సదన్ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖిలీలీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన పాల్గొన్నారు.

## టిడిపి నాయకున్ని.. మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట పరామర్శ..



నందవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త : నందవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జంబు నాగరాజు గౌడ్ ఇటీవల అనారోగ్యానికి బాధపడుతున్నారు. ఆయన బెంగళూరు హాస్పిటల్ నందు చికిత్స పొంది స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ పార్టీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి , యువ నాయకుడు ఎర్రకోట రాజీవ్ రేడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి నాగరాజ్ గౌడ్, పుష్పవతినీ పరామర్శించారు. చికిత్స పొందిన తీరు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన వైయస్ కార్యకర్త ముల్లా చాంద్ కుమారుడు తాహెర్ ఇటీవల మంత్రాలయం లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలియపరిచారు.. రాష్ట్ర రైతు విభాగపు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు చుక్క మల్లేష్, లింగమూర్తి ,వంటేద్దుమల్లష్ బుక్కిట్ల బసవరాజ్ ,రంగముని, మాల పంపయ్య, జొహరాపురం సోమశంకర్ రెడ్డి, రాఘవరెడ్డి, రాజారెడ్డి, పెద్దకోత్తిలి పంచాయతీ సర్పంచ్ శివన్న, వెంకట్రామిరెడ్డి, రఘు, దస్తగిరి, మచాపురం దానం, వర్దరాజులు, పాల్గొన్నారు..

## రుద్రవరం గ్రామంలో సర్వీసురోడ్డు నిర్మించాలి



పాములపాడు, అక్టోబరు 17, ప్రభాతవార్త॥ 340-సీ జాతీయ రహదారి రుద్రవరం గ్రామంలో ఒకసైడ్ సర్వీసు రోడ్డు నిర్మించి మరో సైడ్ సర్వీసురోడ్డు నిర్మించలేదని రెండోసైడ్ కూడ సర్వీసురోడ్డు నిర్మించాలని, అలాగే రుద్రవరం గ్రామ సమీపంలో టోల్‌ప్లాజాలో ఆ గ్రామానికి చెందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామ సర్పంచ్ రామస్వామి, ఎంపీటీసీ ఆరుణ, టిడిపి నాయకులు సురేష్, కరీమ్ బాష, గ్రామ సీనియర్ నాయకులు రామసుబ్బయ్య, గ్రామస్థులతో కలిసి టోల్‌ప్లాజా వద్ద రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు నిలిచిపోవడంతో టోల్‌ప్లాజా వద్దకు నేషనల్ హైవే పీడీ పద్మ, ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబులు చేరుకొని గ్రామస్థులకు సర్దిచెప్పెందుకు ప్రయత్నించారు. ఇందుకు గ్రామస్థులు సర్వీసురోడ్డు ఒకేప్రక్కకు నిర్మించి మరోవక్క నిర్మించకపోవడంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, నేషనల్ హైవే పూర్తికాకముందే టోల్‌ప్లాజాను ప్రారంభించారని వాపోయారు. టోల్‌ప్లాజాలో రుద్రవరం గ్రామానికి చెందినవారికి ఉద్యోగ అవశాకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకు పీడీ మాట్లాడుతూ సర్వీసు రోడ్డు నిర్మించేందుకు రుద్రవరం ఇద్దరు వ్యక్తులు స్థలాన్ని ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని రోడ్డుకు స్థలాన్ని ఇప్పిస్తే తక్షణమే నిర్మిస్తామన్నారు. మీ గ్రామస్థులే రోడ్డు వేయనివ్వడం లేదని వారిని ఒప్పిస్తే తక్షణమే రోడ్డు వేస్తామన్నారు. టోల్‌ప్లాజా టెండర్ ఇతర రాష్ట్రాలకు చెందిన వారు దక్కించుకున్నారు. రిక్రూట్‌మెంట్ అదనంగా ఉన్నట్లయితే మీ గ్రామస్థులకు అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తాం. రుద్రవరం గ్రామస్థులు పాల్గొన్నారు.



## విద్యాహక్కు వేదిక జాతీయ కార్యవర్గ సభ్యులుగా కె.భాస్కర్



కర్నూలు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త॥ అఖిల భారత విద్యాహక్కు వేదిక జాతీయ కార్యవర్గ సభ్యులుగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్ ఎన్నికయ్యారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తెలిపారు. అఖిల భారత విద్యాహక్కు వేదిక జాతీయ కౌన్సిల్ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో గదర్ పార్టీ కాన్ఫరెన్స్‌హాల్ నందు అక్టోబరు 10 నుండి 12 వరకు నిర్వహించబడ్డాయి. ఏఐఎఫ్ ఆర్టీఈ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భాగస్వామ్య సంఘాలు పిడిఎస్‌యు నుండి రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్ ఎన్నికయ్యారు. అలాగే కర్నూలు జిల్లా వాసి ఏపీటీఎఫ్ అధ్యక్షులు జి హృదయరాజు జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. సమావేశంలో విద్య కేంద్రీకరణ, విద్యాలయాల్లో మత తత్వ విధానాల ప్రవేశాన్ని అపాలని, విద్యను రాష్ట్రజాబితాలో చేర్చాలన్నారు. విద్యారంగ సంస్కరణల కోసం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి మొదటివారంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐఎఫ్ ఆర్టీఈ జాతీయ కౌన్సిల్‌లో తీర్మాణం చేసినట్లు తెలిపారు.

## జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఆదోనిలీగల్, అక్టోబరు17, ప్రభాతవార్త;



భారతదేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు చిన్న మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం పద్మశ్రీ శ్రీ మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కో ఇన్‌చార్జి బండారి గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజే గవాయిపై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ ఆదోనిలో సబ్‌కలెక్టర్, తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మా దళితుడైన సీజేకి జరిగిన అవమానాన్ని గుర్తించి జడ్జిపై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై సుమోటోగా తీసుకుని, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. అలాగే రాజ్యద్రోహం కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి పి.మనోజ్ మాదిగ, కర్నూలు జిల్లా నాయకులు, ఆదోని నియోజకవర్గ కో ఇన్‌చార్జి బండారి గిడ్డయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎస్.బాలన్న మాదిగ, పీఎస్ వీరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు భీమా మాదిగ, ఆదోని పట్టణ ఇన్‌చార్జి గుమ్ముల బాలస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణాధ్యక్షులు మాదాస్ జగన్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.కిరణ్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు నరసింహులు మాదిగ, మండల నాయకులు తిమ్మన్న, శాంతరాజు, టి.ఈరన్న, సురేంద్ర, నారాయణ, రాజు, సుధాకర్, శివ, నకుల రాజు, అంజినప్ప, హరి, తిమ్మప్ప, ప్రతాప్, మారెన్న, మోజేస్ రామంజి తదితరుల ఉపాల్గొన్నారు.

## సిద్దేశ్వర కాలనీలో వీధిలైట్లు వేయండి



ఆలూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త: పట్టణంలోని సిద్దేశ్వర కాలనీలో ప్రజలు ఎంతో కాలగా గుడిసెలు వేసుకొని అంధకారంలో జీవనం చేస్తున్నారని కావున వెంటనే వీది .లైట్లు వేయాలని అలాగే కనీస వసతులు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కేపి నారాయణ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికులతో కలిసి ఆలూరు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శికి, మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు కాలనీలో రాత్రుల యందు విషపురుగులు తిరుగుతున్నాయని అంధకార ఉండడంతో ఎంతోమంది ప్రమాదాలకు గురి అయ్యారన్నారు. కావున ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి వెంటనే కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని వారు కోరారు.నాయకులు వీరన్న, విటల్, శేఖర్, గోపాల్ స్థానికులు పాల్గొన్నారు.

## బాణసంచ దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలి



తుగ్గలి, అక్టోబరు 17, ప్రభాతవార్త : దీపావళి పండుగ సంధర్భంగా ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలని మండల తహసీల్దార్ రవి తెలిపారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు భాణసంచ దుకాణాల ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని, బాణసంచ దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, ప్రతి దుకాణం వద్ద ఇసుక బక్కెట్లు, నీటి డ్రమ్ములనపు అందుబాటులో ఉంచాలని, బాణాసంచచా నిల్వచేసే ప్రదేశం సురక్షితంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎలాంటి ప్రమాదాలకు చోటులేకుండా అనుమతి పొందిన దుకాణాల దారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ భద్రతా నిభంధనలు పాటించాలని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## గూడూరులో ఘనంగా రాజావర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలు



గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ॥ గూడూరు పట్టణంలో దివంగత యువ టీడీపీ నేత డి.రాజావర్ధన్‌రెడ్డి 47వ జయంతి వేడుకలను శుక్రవారం టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్రేణులు రాజావర్ధన్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులు రాజావర్ధన్‌రెడ్డి అమర్ రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అదే విధంగా మండలంలోని పెంచికలపాడు గ్రామంలో కూడా జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక విశ్వభారతి ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇక్కడి ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న రోగులకు శ్రేణులు బ్రెడ్లు పంపిణీ చేశారు. గూడూరు మండల టీడీపీ నాయకులు సురేష్, వెంకటేష్, బాబు, సింగనగేరి గిడ్డయ్య, అయ్యన్న, చిరంజీవి, సులేమాన్, మన్నన్, ప్రభాకర్, మధు, శేషు, అలిపీర, మద్దిలేటి పాల్గొన్నారు.

## యువకుడిపై హత్యాయత్నం

మహానంది, అక్టోబర్ 17, ప్రభాతవార్త॥ మహానంది మండల పరిధిలోని గోకవరం గ్రామానికి చెందిన మోహన్ అనే యువకునిపై గుర్తుతెలియని వ్యక్తులు కాపుకాచి దాడికి యత్నించినట్లు మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. గత రెండురోజుల క్రితం మహానంది క్షేత్రంలో సెల్‌ఫోన్ కౌంటర్ వద్ద రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో గాజులపల్లి రైల్వేస్టేషన్ గోపవరం మధ్యలో బైక్‌పై వెళ్తున్న బాధితుడిని అపి కళ్ళలో కారంపొడి చల్లి అపై దాడికి ప్రయత్నం చేస్తున్న సమయంలో అటుగా వాహనం రావడంతో పారిపోయినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సంధర్శించిన డిప్యూటి డైరెక్టర్



పత్తికొండ, అక్టోబరు 17, ప్రభాతవార్త : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ రామనాథ్‌రావు, జిల్లా మలేరియా అధికారి నూక రాజు శుక్రవారం అకస్మికంగా సంధర్శించారు. ఇటీవలే డెంగు కేసులు, మలేరియా కేసులు నమోదు కావడంతో పరిశీలించినట్లు వారు తెలిపారు. జ్వరం వచ్చిన ప్రతి కేసును కచ్చితంగా రక్త పరీక్షలు చేయాలి, పాజిటివ్ కేసులను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేయాలని, దానికి సంభంధించిన రికార్డులు అన్ని సక్రమంగా ఉండాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే ల్యాబ్ రాకార్డులను, ల్యాబ్‌ను వారు పరిశీలించారు. స్థానిక మెడికల్ ఆఫీసర్లు కల్పన, హారిక, సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి వెంకటేవ్వర్లు, సూపర్‌వైజర్లు సాయిబాబా, ప్రకాష్, గంగరత్నమ్మ, రమేష్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అవనికి వెలుగు..

- బాలికలను సంరక్షిద్దాం.. బాలికలను చదివించుదాం..



కోసిగి, అక్టోబరు 17, ప్రభాతవార్త : ఆడపిల్లలు అంటేనే అవనికి వెలుగులాంటి వారని..వారిని సంరక్షించి, చదివించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు భాగ్య లక్ష్మిబాయి, కాత్యాయినీలు అన్నారు.. శుక్రవారం కోసిగిలోని కస్తూరీబాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమంతో పాటు అంతర్జాతీయ బాలికల దినోత్సవంను జరుపుకున్నారు..ఇందులో భాగంగా ముందుగా, కిశోర బాలికలు, యుక్తవయస్సు బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం తాము బాగా చదువుకుని అవనికి వెలుగు తెస్తామంటూ ప్రతిజ్ఞ చేసారు..ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్లలను తప్పని సరిగా చదివించేలా కృషి చేయాల్సిన ఆవస్యతకత ఉందని, ముఖ్యంగా ఆడపిల్లలు ఇంటికి బరువు కాదని ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.. అందుకే బాలికలను బడికి పంపించి చదివించాలన్నారు.. ముఖ్యంగా బాలికలను సమాజంలో సంరక్షించి..వారిని ఉన్నత స్థాయి వరకు చదివించాలన్నారు.. ఎప్పుడైన ఆడపిల్లలు చదువుకుంటారో అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు..కానీ నేటి పరిస్థితుల్లో ఆడపిల్లలు పెరిగిన వెంటనే బలవంతంగా పెళ్లీ చేసి బాల్యంలోనే సంసారం అనే సంకెళ్లు వేసి బంధీ చేస్తున్నారని తెలిపారు.. కావున ప్రతి ఆడపిల్ల చదవాలని, అవనికి వెలుగు తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపల్, కిశోరబాలికలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు..

## సుప్రీంకోర్టు సిజేఐ పై దాడికి నిరసన

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 17, ప్రభాతవార్త : సుప్రీంకోర్టు సిజేఐపై దాడికి యత్నించిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తు శుక్రవారంనాడు సుండిపెంటలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుభంద సంఘాలు తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రంను అందజేసారు. కొద్దిసేపు కార్యాలయం బయట నిరసన తెలిపారు. నాయకులు రమేష్, రాజు, సాల్మన్‌రాజు, దేవయ్య పాల్గోన్నారు.



## ఘనంగా రాజావర్ధన్ జయంతి వేడుకలు



కోడుమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ॥ జిల్లా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి తనయుడు దివంగత కర్నూలు మండల అధ్యక్షులు టీడీపీ యువనేత డి.రాజావర్ధన్‌రెడ్డి 47వ జయంతి వేడుకలు శుక్రవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక తుంగభద్ర దిగువ కాలువ రైతుల సమావేశ ఆవరణంలో టీడీపీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా వారంతా దివంగత నేత రాజావర్ధన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. శ్రేణుల సమక్షంలో జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఆయా గ్రామాల టీడీపీ నాయకులు,కార్యకర్తలంతా రాజావర్ధన్డ్డి అమర్ రహే, విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆ తరువాత ఈ వేడుకలల్లో పాల్గొన్న మహిళలకు కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడులు చీరలను అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు బి.గోపాల్ నాయుడు, బి.ఎల్లప్ప నాయుడు, బోయ బలరామ్, మాల మహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునుస్వామి, డీలర్ క్రిష్ణ, ఎ.పి మోడల్ స్కూల్ చైర్మన్ మధు, సురేంద్ర, చేనేత భాస్కర్, గోరంట్ల మధు, ఇ.బడెసా గౌడ్, క్రిష్ణాపురం శంకర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, డీలర్ మాధవస్వామి, వర్కూరు అయ్యప్ప, సప్పోగు రవి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

- ఎంపీడిఓ భాగ్యలక్ష్మి



రుద్రవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త॥ సచివాలయ సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామసచివాలయాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధుల పట్ల సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంల పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో మంచినీరు కలుషీతం కాకుండా చూడాలన్నారు. సచివాలయానికి సంబంధించి పలురికార్డులను ఆమె తనిఖీచేశారు. డోర్ టు డోర్ గార్బేజ్ ఎస్‌డబ్ల్యుటిసి అన్ని సర్వేలను తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసి మధ్యాహ్నాభోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యతో కూడిన పౌష్టిహారభోజనాన్ని శుభ్రంగా వడ్డించాలని ఏజెన్సీకి సూచించారు. ఆమె వెంట పంచాయితీ కార్యదర్శి పాములేటి, మాజీ సర్పంచ్ నంద్యాల నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కారుపై రాళ్లదాడి



క్రిష్ణగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో వైసీపీ టి.డి.పి నాయకుల మధ్యన శుక్రవారం రోజు ఘర్షణ చోటుచేసుకున్నది.పత్తికొండ వైసీపీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ చేయడంపై నిరసనగా వైసీపీ పార్టి కోటి సంతకాల కార్యక్రమంను కోయిలకొండ, చిట్యాల, ఆలంకొండ గ్రామాల్లో చేపట్టారు.కోయిలకొండ గ్రామంలో కార్యక్రమంను ముగించుకొని చిట్యాల గ్రామంలో చేరుకోగానే టి.డి.పి నాయకులు మా గ్రామంలోకి రాకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కారును అడ్డగించారు.యస్.ఐ క్రిష్ణమూర్తి తన సిబ్బందితో నిలువరించే ప్రయత్నం చేశారు.కాని నాయకులు పోలీసుల మాటను ఖాతరు చేయకుండా రాళ్లదాడికి పాల్పడినారు.దీంతో కారు అద్దాలు పగిలిపోయాయి.కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నారు.

**దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి:**

చిట్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణపై పార్టి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణపై చేపట్టిన కార్యక్రమంలో కొంత మంది టి.డి.పి నాయకులు నాకారును అడ్డగించి రాళ్లదాడికి పాల్పడం హేయమైన చర్య అని అనాగరికం అన్నారు.మాజీ ఎమ్మెల్యే అయిన నాకే భద్రత లేకపోవడం కూటమి ప్రభుత్వం వైఫల్యం అన్నారు.రాళ్లదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అరాచకాలను ప్రజలు గమనించాలన్నారు.వీరికి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



ఆదోనిటౌన్, అక్టోబరు17, ప్రభాతవార్త; పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపినాథ్, ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఆదోని పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపినాథ్, ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల్లో అత్యంత పేద దేశాలు ఏవి, అందులో నివసించే ప్రజలు ఎలా పేదరికంలో మగ్గుతున్నారన్న విషయాలను తెలియజేశారు. అటువంటి వారిని మనం ఎలా సమాజంలో పైకి తేవాలన్న దానిపై చర్చించారు. ఈ సందర్భంగా 8 కుట్టు మిషన్లను మహిళలకు అందించారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా రాణించాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ కోశాధికారి వనపరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, లయన్స్ క్లబ్ విశిష్ట సభ్యులు మంతా రమేష్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 17, ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్ష కుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## విటల్ నగర్ లో మురికి నీటి సమస్య

: మ్యురుగు కాలువ నిర్మాణంపై స్థానికుల ఆవేదన



కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : విఠల్ నగర్ రైల్వే లైన్ వెంట నిర్మించిన మురుగు కాలువలో సమీప కాలనీలు, ప్రైవేట్ ఆసుపత్రుల మురికినీరు కలవడంతో దుర్వాసన వ్యాపించి చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన మురుగు కాలువను అశాస్త్రీయంగా రూపొందించారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, డి.వెంకట్రామిరెడ్డి, సింధు నాగేశ్వరరావు, కె.దేవదానం ఆరోపించారు. శుక్రవారం సంఘ ప్రతినిధులు, స్థానికులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మురుగు కాలువ పక్కన త్రవ్విన గుంతలను అలాగే వదిలేయడం వల్ల ఆ ప్రాంతం మురికితో నిండిపోయి దుర్గంధ కూపంలా మారిందని తెలిపారు. ప్రజాధనాన్ని వృథా చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ స్వయంగా పర్యటించి ఓపెన్ కాలువను భూగర్భ మురుగు కాలువగా మార్చాలని వారు కోరారు. ఈ పర్యటనలో జి.కరుణాకర్, సి.వి.వర్మ, మహమ్మద్ యూనుస్, ఎస్.అన్వర్ భాష పాల్గొన్నారు.

## టీచర్లకు వెన్నుదన్నుగా ఎస్టియు

పత్తికొండ, అక్టోబరు 17, ప్రభాతవార్త :



ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వెన్నుదన్నుగా ఎస్‌టియు ఉంటుందని నాయకులు తెలిపారు. శుక్రవారం ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్‌రెడ్డి నాయకత్వంలో మండల అధ్యక్ష కార్యదర్శిలు చంద్రశేఖర్, బలరాం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న పాఠశాలలకు వెళ్ళి సంఘ సభ్యత్వాలను ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు. ఎస్టీయు నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతుందని కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడు సంఘం సభ్యత్వం తీసుకోవాలని వారు తెలిపారు. స్వాతంత్రం రాక ముందే ఉద్భవించిన ఎస్టీయు పోరాటంలో ముందుంటుదని తెలిపారు.. మండల ఆర్థిక కార్యదర్శి మారుతి, మండల ఉపాధ్యాక్షులు మండల వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శి ఇక్బాల్ హుసేన్, గౌరవ అధ్యక్షుడు ఎన్నకేశరావు, ఎస్టీయు నాయకులు వెంకటేష్‌నాయక్, తిప్పన్న, రాఘవేంద్ర, చంద్ర పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో.. మెరుగైన వైద్యం కోసం.. క్రిటికల్‌కేర్

**నంద్యాల, అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల ప్రజలకు మెరుగైన వైద్యము అత్యవసర పరిస్థితుల కోసమే క్రిటికల్‌కేర్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర న్యాయ ,ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. స్థానిక ప్రభుత్వం వైద్యశాల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రిటికల్ కేర్ యూనిట్‌కు శుక్రవారము మంత్రి ఫరూక్ భూమి పూజ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యవసర క్లిష్ట పరిస్థితుల్లో మెరుగైన వైద్యము అందించేందుకుఉద్దేశించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రభుత్వ అదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజీ అరోగ్యము నకు అత్యదిక ప్రాదాన్యత ఇస్తోందన్నారు. అందులో బాగంగనే మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాదునికమైన వైద్య సౌకర్యాలను జిల్లా కేంద్రములోనినంద్యాలలో అవంద డుబాటులోకాఇ తీసుకునిరావడము జరుగుతోంద



న్నారు. ఈ నూతన క్రిటికల్ కేర్ యూనిట్ అందుబాటులోకి వస్తే అత్యవసరచికిత్స అవసం మైయ్యే రోగులకు మెరుగైన వసతులు ప్రత్యేక చికిత్సలు ఇక్కడే అందించడానికి అవకాశము ఉంటుందన్నారు. తద్వారా స్థానిక ప్రజలు మెగురైన వైద్యసేవల కోసం ఇతర నగరాలకు వెల్ల వలసిన అవసరము ఉందన్నారు. ఈక్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదేశించారు. ఈకార్యక్రమంలో యన్‌యండి పిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాల్లో.. యువత ఉత్సాహంగా పాల్గొనాలి



**నంద్యాల, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి**

యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టరు రాజకుమారి కోరారు. శుక్రవారముకలెక్టరు చాంబరులో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెంట్కూరు అద్వర్యంలో నిర్వహించబడుతున్న నంద్యాల జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌లను జిల్లా కలెక్టరు అవిస్కరించారు. ఈసంద ర్భముగా కలెక్టరు మాట్లాడుతూ యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు అద్భుత వేదిక గా నిలుస్తాయని చెప్పారు. 15నుండవి 29సంవత్సరాలమద్య వయస్సు గత యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ స్రుజన్మాక తను చాటు కోవాలని అమె కోరారు. ఈ కార్యక్రమము విజయవంతముగా నిర్వహించేం దుకు సంబందిత శాఖాదికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ నెల 29న నంద్యాల రామకృష్ణాడిగ్రీ కాలేజిలో జిల్లా స్థాయిన యువజనోత్సవాల పోటీలు ఏడు విబాగాల్లో నిర్వహించబడతాయని వీటిలో సీనపద, నృత్యం, 2జీనపద గీతం 3 కథారచన 4కతితా రచన,5 డిక్లరేసఎ ప్రసంగము పెయింటింగ్, ఇన్నోవేషన్ సైన్సుమేళా, ఉన్నాయని సెట్కూరు సిఈఓ వేణుగోలు తెలిపారు.జిల్లా స్థాయిలో మొదటి స్థానములో నిలిచన విజేతలు రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానములో నిలిచిన వారు జాతీయస్థాయికి ఎంనిక అవుతారని చెప్పారు. విజేతలకు ప్రసంశా పత్రాలు జ్ఞాపి కలు మరియు పాల్గొన్న కళాకారులకు సర్టిపికెట్లు అందించడము జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేసే వరకు పోరాడాలి



**కర్నూలు అర్బన్ అక్టోబర్ 17 ప్రభాతవార్తః**

వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం వీకర్ సెక్షన్ కాలనీ, 37వ వార్డ్ నందు జరిగింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం లో వైసిపి కార్పొరేటర్లు వైసిపి నాయకులు కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్వతహాగా సంతకాలు చేసి తమ మద్దతును సంతకాల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటసాని మాట్లాడుతూ వైసీపీ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను ప్రజలు ఒప్పుకోవటం లేదని, అందుకే ప్రజల మద్దతు సంతకాల రూపంలో చూపించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్పొరేటర్లు, వార్డులోని సభ్యులు, అనుబంధం విభాగాల వివిధ హోదాల్లో ఉన్నవారు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**కొత్తపల్లె, అక్టోబర్ 17, ప్రభాతవార్తః**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట వరమని పేదప్రజలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని ముసలిమడుగు, పెద్ద గుమ్మాడాపురం, నందికుంట గ్రామాలకు చెందిన సీమల రామకృష్ణారెడ్డికి రూ.25 వేలు, ఈడిగ సురేంద్రగౌడ్‌కు రూ.1,53,000, కాగుల పద్మావతికి రూ.84,928లు మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదప్రజల పాలిటవరమని నిరుపేద కుటుంబాల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నగదు మంజూరుచేసి భరోసా కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేదల సక్షేమం, అభివృద్ధి కోసం కృషిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నందికోట్కూరు మండల కనీ ్వనర్ సురేంద్రనాథ్‌రెడ్డి, కొత్తపల్లి టిడిపి కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, అయా మండల కన్వీనర్లు, కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, అమర్నాథ్‌యాదవ్, నాగేశ్వర్‌రావు, మల్లయ్య, జహరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలో దేశ ప్రధాని మోడీ పర్యటన విజయవంతం

**: నంద్యాల పార్లమెంట్ ఎంపీ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో జరిగిన పర్యటనపై హర్షం**

**: పోలీస్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు మంత్రులకు ఎంపీలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఆత్మకూరు అక్టోబర్17 ప్రభాతవార్త:**

నంద్యాల పార్లమెంట్ ఎంపీ బైరెడ్డి శబరి పిలుపుమేరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలలో ఈనెల 16వ తేదీన జరిగిన పర్యటన విజయవంతంగా ముగిసిపోవడం హర్షించదగ్గ విషయమని నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి శివారెడ్డి గువ్వలకుంట్ల కృష్ణారెడ్డి శివపురం టిడిపి బీసీ నాయకులు జగదీష్‌లు అన్నారు శుక్రవారం పట్టణంలోని శివారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. నంద్యాల పార్లమెంటు ఎంపీ బైరెడ్డి శబరి పిలుపుతో దేశ ప్రధాని రావడం రాయలసీమను రతనాలసీమగా అభివృద్ధి చేసే దిశగా మాట ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో దేశంలోనే ఎంతో దివ్య క్షేత్రంగా అభి వృద్ధి చెందుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వ హించడం ఎంతో ఆధ్యాత్మిక ప్రదేశంగా శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దేశ ప్రధాని రాకతో ప్రపంచ దేశాలకు చాటి చెప్పే విధంగా ముందుకు వెళ్లారని వివరించారు దేశ ప్రధాని పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు యువ నేత నారా లోకేష్ కు రాష్ట్ర మంత్రులకు ఎంపీలకు పోలీస్ అధికారులకు ఎమ్మెల్యేలకు ఈపర్యటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నందికొట్కూరు నియోజక వర్గం కొత్తపల్లి మండలం టిడిపి పార్టీ నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఇలాంటి పర్యటనలు రాయలసీమలో జరిగితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళుతుందని కూటమి తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# సేవకు మారుపేరుగా ఆర్యవైశ్యులు..!

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్**



**కర్నూలు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్తః**

ఆర్యవైశ్యులంటే సేవకు మారుపేరని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని కల్లూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అవరణలో కర్నూలు వాసవీ సేవ ట్రస్ట్, శ్రీ కల్లూరు ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీవెంకటేష్ వాసవీ భవన్‌ను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ దంపతులు ప్రారంభించారు. ఈభవనానికి సంబంధించిన శిలాఫలకాన్ని మాజీ రాజ్యసభ్యులు టీజీ వెంకటేష్ అవిస్కరించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ శ్రీటీజీ లక్ష్మీవెంకటేష్ వాసవీ భవన్‌ను నిర్ణిత సమయంలో పూర్తిచేయడం అభినందనీయమన్నారు. ఎక్కడ ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్యులు మాత్రమే అన్నారు. ఆర్యవైశ్యులు సమయం ఉన్నప్పుడు రాజకీయంలోకి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అందరి సహకారంతోనే గత ఎన్నికల్లో అధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి అయ్యానన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కర్నూలు రూపురేఖలు మారిపోతాయని ప్రధాని పర్యటన ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కర్నూలు గురించి తెలిసిందని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు. రానున్న కార్తీకమాసంలో ఆర్యవైశ్యులు కార్తీక వనభోజన కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహిస్తామని ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యులందరు పాల్గొనాలని మంత్రి టీజీ భరత్ కోరారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కల్లూరిలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అవరణలో టీజీ లక్ష్మీవెంకటేష్ వాసవీ భవన్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఇలాంటి మంచి నిర్ణయాల కోసం దాతలు ముందుకు రావాలంటే వాటిని నిర్మించేవారిపై నమ్మకం ఉండాలని ఆ నమ్మకం ఉండబట్టి ఇంత మంచి ప్రాజెక్టు పూర్తిచేయడం జరిగిందని చెప్పారు. ఆర్యవైశ్య సామాజిక వర్గం వారు వైశ్యులకే సేవలుచేస్తారని కొందరు భావిస్తారని కానీ అన్నివర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ పరంగా అర్యవైశ్యులకు ఎలాంటి హక్కులు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఈకారణంగానే ఆర్యవైశ్యులకు కొంత ఎక్కువ సేవ చేస్తున్నామని చెప్పారు. ఆర్యవైశ్యులకు రాజ్యాంగపరంగా ఎలాంటి హక్కులు లేకపోయినప్పటికి తాము సంపాదించిన సంపాదన మాత్రం అందరికి పంచుతామని వివరించారు. మహాత్మగాంధీ అమరజీవి పొట్టి శ్రీరాములు కేవలం అర్యవైశ్యులకు మాత్రమే సేవలు అందించలేదని వారు దేశానికి అన్నిసామాజిక వర్గ ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. కానీ వారి జయంతి వర్ధంతి సందర్భంగా మాత్రం పూలమాలలు వేసేది ఆర్యవైశ్యులు మాత్రమేనని కానీ వారిని అందరు గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం కల్లూరు వాసవి సేవ ట్రస్ట్ చైర మ్న్ చిలమకూరు రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆర్యవైశ్యుల అభ్రిద్దికి రాజ్యసభ మాజీ సభ ్యలు టీజీ వెంకటేష్, రాష్ట్ర మ ంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. వారు అందించిన సహకారంతోనే శ్రీటీజీ లక్ష్మీవెంకటేష్ వాసవీ భవన్‌తో పాటు శ్రీలక్ష్మీవెంకటేష్ వాసవీ శిక్షణ కేంద్రం నిర్మించగలిగామని వెల్లడించారు. వారి సహకారంతో భవిష్యత్తులో ఇలాగే వుండాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి భరత్‌లను కల్లూరు వాసవీ సేవా ట్రస్ట్ తరుపున ఘనంగా సన్మానించారు. అలాగే భవననిర్మాణానికి సహకరించిన దాతలను రాజ్యసభ మాజీ సభ్యులు, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకు ముందు మంత్రి టీజీ భరత్ దంపతులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, ఇల్లూరి లక్ష్మయ్య, కల్లూరు వాసవీసేవా ట్రస్ట్ చైర్మన్ చిలమకూరు రాజశేఖర్, వైస్ చైర్మన్ రామలింగేశ్వర్ తదితరులు పాల్గొననా న్నరు

# మరో బీటెక్ విద్యార్థి.. మృతదేహం లభ్యం

**- జీడీపీ క్రస్ట్‌గేట్ దగ్గర ఘాతుకం**

**గోనెగండ్ల, అక్టోబరు,17,ప్రభాతవార్త**



గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో కొట్టుకుపోయిన మరోబీటెక్ విద్యార్థి ఉదయ్ కుమార్ (20)మృత దేహం శుక్ర వారం ఉద యం ఈతగాళ్లు బయటకు తీశార ు. దీంతో చెన్నారెడ్డి మృత దేహం, ఉదయ్ కుమార్ మృత దేహలు బయట పడ్డాయి. ఉదయ్ కుమార్ మృత దేహం నీటి నుంచి బయటకు రాగానే మృతుని తల్లిదండ్రులు గోవిందు, రాధ, స్నేహితులు, బందువుల రోధనలతో ఆ ప్రాంతం శోకసంద్రగా మారిపోయింది. ప్రాజెక్టు పరిసరాలలో సంతోషంగా గడిపిన క్షణాలను మా జీవితంలో మరిచిపోని సంఘటనలుగా మిగిలాయని మిగత స్నేహితులు చెప్పుకుంటు రోధించారు.కాపాడేందుకు ఎంత ప్రయత్నించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని శివ అనే స్నేహితుడు తెలిపారు.క్రస్ట్‌గేట్ దగ్గర దగ్గర నీరు పారుతుంది. అక్కడ స్నానం చేసేందుకు వెళ్లడమే మేము చేసిన పెద్ద తప్పు అని విద్యార్థులు అన్నారు.నాలుగో క్రస్ట్‌గేట్ దగ్గర నీటి ఉదృతి ఎక్కువగా ఉడటంతో చెన్నరెడ్డి, ఉదయ్‌కుమార్, విద్యార్థులు పారుతున్న నీటిలో కొట్టుకొని కిందకు పడిపోయారు.కింద ఉన్న నీటి గుంతలో కురుకుపోయారు.తమ తోపాటు క్షణం వరకు ఉన్న ఇద్దరుస్నేహితులు నీట మునిగి పోతుండటంతో కేకలు వేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని జరిగిన సంఘటననుగుర్తు చేసుకుంటు రోధించారు. ఉదయ్‌కుమార్ మృతదేహం చిక్కడంతో మృత దేహం ను శవపరీక్ష నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసు పత్రికి పోలీసులు తరలించారు.నీటి మనిగిపోయిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.

**సంఘటన స్థలంను పరిశీలించిన తహాసీల్దార్ః**

ఇద్దరు బీటెక్ విద్యార్థులు గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో మునిగి మృతి చెందారని విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాజేశ్వరిశుక్రవారం ఉదయం 7గంటలకు ప్రాజెక్టును చేరుకొని గత ఈతగాళ్లచే వెతికించడం ప్రారంభించారు.కొద్దిసేపటికే ఉదయ్‌కుమార్ మృతదేహం ఈతగాళ్లకు దొరికిం ది.మృతదేహంను పోలీసులకు అప్పగించి శవపరీక్ష నిమిత్తంఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించేందుకు వాహనంనుఏర్పాటు చేశారు. అనంతరం ప్రమాదం ఎలా జరిగింది.ఎక్కడ జరిగింది. జరగడంకు గల కారణాలను అక్కడ ఉన్న జాలర్లను అడిగితె లుసుకున్నారు.గతంలో ఈలాంటి సంఘటనలు ఎమైనా జరిగాయా అని అరా తీశారు.క్రస్ట్‌గేట్ల ముందు పెద్ద గొయ్యి ఉందని అంతులో పడితే ఇక బ్రతకడం కష్టమని అక్కడి జాలర్లు తెలిపారు.అలాగే ప్రాజెక్టు వెనుక వైపు కూడా చేపల గుంతలు ఉన్నాయని అక్కడ కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయని జాలర్లు తహసీల్దార్‌కు తెలిపారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం దారుణం

**- ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి**

**ఆస్పరి, అక్టోబరు 17,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశ్వాల మేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో వైసిపి మండల కన్వీనర్ బసవవరాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యవతిరేకిస్తూ ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద విద్యార్థినీ విద్యార్థులు పెద్ద చదువులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అందులో భాగంగా వైద్య విద్య అందరికి చేరువగా అందు బాటులో ఉండాలని 17 మెడికల్ కళాశాల మంజూరు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ప్రైవేటీకరణ చేపట్టిందని



ఆయన ఆరోపించారు. డాక్టర్ కావాలన్న పేద విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను చూచి ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణా విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలలో సర్పంచ్ వెంకటేష్, ఎంపిటీసి రాధాకృష్ణ, తాలుకా యూత్ వింగ్ అధ్యక్షుడు అశోక్, వైకాపా నాయకులు రామాం జనేయులు,రాజన్న,చంద్రశేఖర్, హాలిగేరి నాయుడు, తిమ్మప్ప, హోహప్, కౌలుట్ల పాండు, హుసేని, రాజ శేఖర్‌నాయుడు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి.. వ్యక్తి ఆత్మహత్య

**పాములపాడు, అక్టోబరు 17, ప్రభాతవార్తః**

అనారోగ్యంతో విసుగుచెంది అబ్దుల్ మజీద్ (65) గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పాములపాడు ఎస్ఐ సురేష్ బాబు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్‌కు ఇటీవల కాలంలో బైపాస్ సర్జరీ జరిగింది. సర్జరీ తరువాత నొప్పులు, ఇతర అనారోగ్యంతో విసుగుచెందిన గడ్డిమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారని మృతుని భార్య రబియా బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన అర్జున్ మృతదేహనికి నివాళి

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు అక్టోబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:**

కర్నూలులో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ కి వెళ్తూ సభ ప్రాంగణం దారిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెంది నఅర్జున్ మృతదేహన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సందర్శించారు... కర్నూలు మండలం మునగాలపాడు గ్రామంలోని మృతుడి ఇంటికి వెల్లిన ఆయన మృతదేహనికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మృతి చెందిన అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు...అనంతరం విద్యుత్ షాక్ లో గాయపడిన ఇదే గ్రామానికి చెందిన మరో ఇద్దరిని పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు...సూపర్ సక్సెస్ అయిన మోదీ బహిరంగ సభలో ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందడం బాధాకరమన్న ఎంపీ .. మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కలిపిస్తామన్నారు.. ఆలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తామని తెలిపారు.

## పియం నరేంద్ర మోడీని కలిసిన విష్ణువర్ధన్‌రెడ్డి..

**- మంత్రాలయం నియోజకవర్గంపై దృష్టి సారించాలని కోరిన బిజేపి ఇంచార్జీ..**



**కోసిగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలు నందు జరిగిన “సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స” కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మంత్రాలయం బిజేపి ఇంచార్జీ నల్లగౌను విష్ణువర్ధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.. మంత్రాల యం నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఈ నియోజ కవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని ప్రధానిని కోరారు..ముఖ్యంగా జిల్లాస్థాయిలో బిజేపి బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.. దీంతో విష్ణువర్ధన్‌రెడ్డిని నరేంద్ర మోడీ ప్రత్యే కంగా అభినందించినట్లు బిజేపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.. అలాగే నియోజకవర్గం అభివృద్ధి అంశాలపై వివరించినట్లు తెలిపారు..

## కల్తీ మద్యం అమ్మకాలపై వదంతులు నమ్మకండి

**ఆలూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో అన్ని వైన్ షాపులలో సురక్ష మోబైల్ యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆలూరు ఎక్సైజ్ శాఖ ఎస్సై లలితాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. కొందరు పనికట్టుకొని అమ్మకాలపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ రూపొంధించిందని మద్యం వినియోగదారులు తమ మోబైల్ నుండి ప్లే స్టోర్ నుండి సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకొని అందులో కస్జూమర్ విభాగంలో తాము కొనుగోలు చేసిన మద్యం బాటిల్‌పై హెచ్ ఇస్కాన్ చేస్తే ఏ మద్యం షాపు నుండి ఏ మద్యం సరఫరా అయింది పూర్తి వివరాలు తెలిసి అది నాణ్యమైనదా లేదా అని గుర్తించ వచ్చునని ఆమె తెలిపారు. కావున మద్యంపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, మద్యం షాపు దుకాణాల దారులు బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## కార్తీకమహోత్సవాల ఆహ్వానపత్రికను అవిష్కరించిన బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లె, అక్టోబర్ 17, ప్రభాతవార్తః**



మండలంలోని యాగంటి లో వెలిసి శ్రీఉమామ హేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ఈనెల 22 నుండి నవంబర్ 20 వరకు జరిగే కార్తీక మాస ఉత్సవాల ఆహ్వానపత్రికను రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ శుక్రవారం అవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆలయ ఈవో పాండురంగారెడ్డి మాట్లాడుతూ శ్రీఉమామహేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 22 నుంచి నవంబర్ 20 వరకు కార్తీకమాసం ఉత్సవాలు నిర్వహించబడునని తెలిపారు. ఈఉత్సవాల్లో ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించబడునని మహాణ్యాసా పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకం, కుంకుమార్చనలు, సహస్రనామవలి, స్వామి అమ్మవార్లకుపల్లకీ సేవ నిర్వహించబడునని భక్తాదులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం బనగానపల్లె అర్బన్ ప్రవీణ్‌కుమార్, రూరల్ శ్రీమంజునాథ్‌రెడ్డి, దుగ్గిరెడ్డిలకు యాగంటి ఉమామహేశ్వరస్వామి వారి కార్తీకమాస మహోత్సవ ఆహ్వానపత్రికను అందజేసి బందోబస్తు ఏర్పాట్లపై వారితో చర్చించారు.